ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం : 144

# మీలోని క్రీస్తు

## CHRIST IN YOU

కొలస్సయులకు 1:26 - 29

అన్యజనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీ యందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు తన పరిశు ద్ధులకు తెలియపరచగోరి ఇప్పుడు ఆ మర్మమును వారికి బయలు పరచెను.

కొంత కాలమైన తరువాత లోకము మరి ఎన్నడునూ నన్ను చూడదు. అయితే మీరు నన్ను చూతురు, ఏలయనగా నేను మీతోనూ, మీ యందును యుగసమాప్తి వరకు వుందును. (యోహాను 14:19 - 20.) పశువుల పాకలోని క్రీస్తా? కాదు. మీలోని క్రీస్తు, హల్లెలూయా, పశువుల పాకలోని క్రీస్తును మనము ఆరాధించుటలేదు, కాని మీలోని క్రీస్తు, అనగా పరిశుద్ధాత్మ, జీవమునకు నిరీక్షణయై యున్నాడు. హల్లెలూయ! సృష్టికర్త దేవుడే స్వయముగా మానవునిలో నివశించుచున్నాడు. మనమిక ఏమవుదుమో అది ఇంకా ప్రత్యక్ష పరచబడలేదుగాని, ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము. గనుక ఆయనవలె ఉండునట్లుగా చేయబడుదుము. (1 యోహాను 3:2) సోదరుడా! సోదరి అదే నీలోని దైవత్వము. (1)

మోసగించబడవద్దు. ఇప్పుడు నీవు దానిని బాగుగా పరిశీలించుము. చూడు ఈ కార్యము చేసినందుకు నన్ను నేను నిందించుకొనుటలేదు. అని నీవు చెప్పుకుంటూపోతే, అవి లోక కార్యములు కావా? ఇప్పుడు నేను నిన్ను కొంచెం నొప్పించ బోవుచున్నాను, ఒత్తిడికి గురి చేయబోవుచున్నాను. అది ఒక నిశ్చయమైన ఋజువు, అదేమంటే నీవు ఇంకా క్రీస్తునొద్దకు వచ్చియుండలేదు. ఈ లోకమునైనను, లోకములో వున్న వాటినైనను ప్రేమించిన ఎడల దేవుని ప్రేమ వానిలో వుండదు. (1 యోహాను 2:15-17).

ఇప్పుడు నీవు దానిని తప్పక విడిచి పెట్టాలని నీకు తెలుసు కాబట్టి, దానిని ఏదో విడిచిపెట్టడం కాదు, నీకు ఇంకా అచ్చుటికి వచ్చియుండలేదని అది ఋజువు చేయుచున్నది. అది నీలో నిజముగా చనిపోయినప్పుడు, మరియు దాని స్వభావము నీలో నుండి వెళ్ళిపోయినప్పుడు, అప్పుడు అక్కడ మరోక వ్యక్తి వున్నాడు. అదే దానిని ఉత్పత్తి చేయగలదు..... అదే నీలో వున్న క్రీస్తులోని పరిశుద్ధాత్మ, అదే క్రీస్తువంటి జీవితమును

నీలో ఉత్పత్తి చేయును. నీవు ఏమి చేయలేవు. అదే ఆయన చేయును. భూమి పునాదులు వేయుటకు ముందే ఆయన దానిని ఎన్నుకొనెను. (ఎఫెసీ 1:3-4).

మంచిది, ఇప్పుడు నేను పొగ త్రాగుట మానివేశాను కాబట్టి ఇప్పుడు నేను రక్షించబడినాను, అని ఒకరన్నారు.

అందును బట్టి నేను రక్షించబడియుండలేదు. అందును బట్టి నీవు రక్షించబడియుండలేదు. నీవు రక్షించబడాలని జగత్తు పునాదికి ముందే దేవుడు నిన్ను ఎన్నుకొనియున్నందున నీవు రక్షించబడియున్నావు. అది లేఖ నానుసారమైన భోదయై యున్నది. ఆమెన్, ఇప్పుడు మీరు చూడండి, అది మనము కాదని ఇప్పుడు మనము కనుగొంటాము. ఆయన మనలను ఎన్నుకొనియున్నాడు, (2 తిమోతి 1:9-10) (2)

మంచిది, నేను కాథలిక్ సంఘమునకు చెందియున్నాను. అది ఇంకనూ నిన్ను ఒక క్రైస్తవునిగా చేయజాలదు. క్రైస్తవునిగా వుండుటకు ఒకే మార్గమున్నది. ఒక మెథడిస్టు, బాప్టిస్టు సంఘమునకు చెందియున్నప్పటికి అది నిన్ను ఒక క్రైస్తవునిగా చేయజాలదు. క్రైస్తవుడు అను మాటకు అర్థం క్రీస్తు వంటివాడు. దానిని నీవు ఏమి చేయలేవు. నీలో నీవు దానిని చెయలేవు. దానిని నీవు చేయగలిగే ఏ మార్గము లేదు. నిన్ను నీవు మరిచిపోవాలి. నీవిషయములో నీవు చనిపోవాలి, అప్పుడు క్రీస్తులోనికి వచ్చి, క్రీస్తుయొక్క జీవితమును నీలో జీవించాలి (3)

ఇప్పుడు దేవుడు సువార్తను భోదించే ఒకే మార్గము ఆ మట్టి ముద్ద ద్వారానే, అందుకే ఆయన నిన్ను ఇక్కడ వుంచుచున్నాడు. అందుకే రోగులైన మీరు ఆయన యొద్దకు వచ్చే హక్కు మీకున్నది. ప్రభువైన యేసు, ఇప్పుడు నీవు నన్ను స్వస్థపరచితేనే నేను వెళతాను అని చెప్పువచ్చు. నేను ఒక భోధకుడనై యుండక పోవచ్చు. కాని, దాని గురించి నేను మాట్లాడతాను. నేను చేయగలిగిన ప్రతీది చేస్తాను. నీవు ద్రాక్షవల్లివి, నేను తీగలలో ఒక తీగనైయున్నాను. ద్రాక్షవల్లి పండ్లు కాయదు. దాని తీగెలు పండ్లుకాయును, దాని కొమ్మలు ద్రాక్షవల్లి కాదు. ద్రాక్షవల్లి కేవలము దాని కొమ్మలకు బలమును చేకూర్చును. నీవు అవకాశం ఇచ్చి క్రీస్తు ద్వారా నీకు సువార్త ప్రకటించబడి, ఫలము ఫలించే ఒక కొమ్మగా వుంటావు. నీ సాక్ష్యము ద్వారా, నీవు జీవించే జీవిత విధానము ద్వారా, ఇతరులు నీలో క్రీస్తును చూస్తారు. ఆయన బలమునిచ్చువాడైతే నీవు కేవలము కనిపించు ఆయన చిత్రమైయున్నావు (యోహాను 15:1-7) (4) నీవు నడిచే పరిశుద్ధ గ్రంథమై యున్నావు.

ఆయన మారు వేషములో బయటకు వెళ్ళుచున్నాడు. ఒక మానవుని రూపములో ఆయన వారికి ప్రత్యక్షమైనాడు. (లూకా 24:13-16 ) ఆయన నీ పొరుగువాని రూపములో నీకు ప్రత్యక్షమవ్వవచ్చు. ఒక సేవకుని రూపములో నీకు ఆయన ప్రత్యక్షమవ్వవచ్చు లేక నీ తల్లివలె, క్రీస్తు నీకు ప్రత్యక్షమవుతాడు. కొంతమంది

వ్యక్తుల రూపాలలో క్రీస్తు నీకు మర్త్యప్రత్యక్షమవ్వవచ్చు. అప్పుడు ప్రతి ఒక్కరితో సరిగా వ్యవహరించండి. అందరితో దయగా, ప్రేమగా మంచి పొరుగువానిగా వుండండి. అది ఒక వ్యక్తిలోని క్రీస్తేయున్నాడు. అది మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడు. (కొలస్సీ 1:26-27) మరియు నీవు వెళుతూ వుండగా ప్రజలు నీకు ఎదురవుతారు, ఒక దయగల వ్యక్తి నీతో మాట్లాడుతాడు, వారి మాట వినుము, బహుశా! నీకు తెలియదు, బహుశా! అది యేసు నీతో మాట్లాడుచున్నాడు. చూశారా! ఆయన ప్రత్యక్షమవుతాడు. నేను మీతోనూ, మీలోనూ వుంటాను. మరియు ఈ చిన్నవారికి మీరు చేసినందున, మీరు నాకు చేశారు (మత్తయి 25:40)

ఓ, నీవు ఆ రీతిగా దానిని చూస్తున్నప్పుడు, పాత ఆచారము పోవును. చూశారా, అది ఒక మాటల రూపములోనికి, మరియు అనేక మాటలు కలిపి ఒక ప్రకటన చేయుటగా మారుట కాదు. అది నిజముగా మనలో క్రీస్తు జీవించుచున్న యధార్ధతగా మారుచున్నది. పరిశుద్ధాత్మముందుకు, వెనుకకు కదులుచున్నది, ప్రతి మానవుని గుండా ప్రవహించుచూ హృదయములలో ఉప్పొంగుచూ పరిశోధించుచూ, పతనమైన జీవితములను శిక్షను విధించుచున్నది. దానిని నీవు ఒప్పుకొనుచుండగా, దేవుని ముందు ఎత్తిపట్టినప్పుడు, రక్తము దానిని శు ద్ధిచేయును. ఆమేన్ (5)

నీవు యొర్దాను దాటినప్పుడు, అది మరణము, నీవు ఆతెరలోనికి వెళ్ళినప్పుడు, నిన్న రాత్రి నేను దాని గురించి మాట్లాడుచున్నాను. అది అతి పరిశుద్ధస్థలము. అక్కడ నీ వెలుగు లోకములోనిదెంత మాత్రము కాదు. నీలోని క్రీస్తు ద్వారా ఆయన ప్రక్కనేవుండి, నీవు ఆయనతో నడుస్తూ సహవాసము చేయుచున్నావు. మహిమ నిరీక్షణ, మర్త్యమైన మానవునిలో పరిశుద్ధాత్మ కదులుతూ జీవించుచున్నాడు.

ఈ రాత్రి నేను మీకు ఇలా చెప్పినట్లయితే, ఒక గొప్ప కళాకారుని ఆత్మ నీలో వున్నట్లయితే ఆ గొప్ప కళాకారుడు, గీసిన చిత్రము వంటి చిత్రమును గీయవలెనని నీవు నన్ను కోరతావు. నేను చెప్పినట్లు ఒకవేళ జూన్ డిల్లింగర్ ఆత్మ నాలో వున్నట్లయితే నేనునూ అతని వలె పెద్దతుపాకులను కలిగివున్న నేరస్థునివలె ఉంటానని నీవు అనుకుంటావు. అలాగే క్రీస్తు ఆత్మ నాలో ఉన్నట్లయితే, నేను క్రీస్తు కార్యములను చేయవలసియున్నది. నీవు క్రైస్తవుడవని "చెప్పుకుంటే నీవు పాపము నుండి, కోపము నుండి, స్వార్ధము నుండి వేరై, క్రీస్తు వలె తగ్గించుకుని సమాధాన జీవితమును జీవించుము ఆమెన్. అది నిజము (6)

పౌలు అన్నాడు, నా మట్టుకు బ్రతుకుట క్రీస్తు, చావైతే లాభము. (ఫిలిప్పీ 1:21) ఇకనూ జీవించువాడను నేను కాను. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. (గలతీ 2:19-20) ఆత్మ సమర్పణ కలిగివున్న వ్యక్తిలో క్రీస్తు జీవించును. క్రీస్తు ఆ పెదవుల గుండా మాట్లాడును. ఆ మనస్సు ద్వారా ఆలోచించును. ఆ కన్నుల ద్వారా

చూచును. సమయోచితముగా స్వభావము ద్వారా ప్రవర్తించును. అప్పుడు లోకకార్యములు గతించిపోవును. ప్రతి కార్యము మధురముగా మరియు ఆహ్లాదకరముగా ఎల్లప్పుడూ ఉండకుండా ఎలా వుండగలదు? క్రీస్తు నియంత్రించుచున్నాడు ఆమెన్. నీవు దానిని చూచుచున్నావు. అదే ఈ కార్యము నీలోని క్రీస్తు. నీలో క్రీస్తు ఉండుట.

నాలో క్రీస్తు ఆత్మ ఉన్నదని నేను మీకు చెప్పినయెడల క్రీస్తులో ఆ ఆత్మ ఏలాగు పనిచేసినదో అలాగే నాలో పనిచేయవలెను. అది అలాగు లేనియెడల అప్పుడు క్రీస్తుయొక్క ఆత్మ నన్ను నడిపించుట లేదు. నేను వేరొక ఆత్మద్వారా నడిపించబడుచున్నాను. కానీ క్రీస్తు యొక్క ఆత్మ నీలో ఉన్నట్లయితే అప్పుడు నీవు క్రీస్తువలె ఉంటావు. మీరు క్రీస్తుయొక్క శిష్యులు అగుదురు.

ఈ రోజు ప్రజలు క్రైస్తవ్యము స్థానములో వివిధ రకములైన భావోద్వేగములైన అరచుట, సంఘములో చేరుట లేక విద్యను అభ్యసించుట, లేక సంఘుశాఖగా మారుట మొదలగు వాటిని వుంచుతున్నారు. అవి ఎన్నడు క్రైస్తవ్యము యొక్క స్థానమును తీసుకొనలేవు. అవి ఆలాగుచేయజాలవు. అది నీలో వున్న మహిమ నిరీక్షణయై యున్న క్రీస్తు. దానిలోని పనికిరాని పదార్థములన్నింటిని వేరుచేయువరకు, ఆ స్వర్ణకారులు దానిని సాగగొడుతూ, మరలా సాగగొట్టి, దానిని త్రిప్పిచూచి, మరలా సాగగొట్టి త్రిప్పిచూచి, చివరకు ఆ సాగగొట్టువాడు తన ప్రతిబింబమును ఆ బంగారములో "చూచువరకు దానిని సాగగొట్టుచునే ఉంటాడు.

ఆ రీతిగానే దేవుడు తన సంఘమునకు చేయును. నీలో క్రీస్తు జీవితము ప్రతిబింబించు వరకు, నీవు లోక కార్యముల నుండి నీ తలను త్రిప్పికొని తిన్నగా కల్వరి వైపు చూచువరకు నీవు సమాధానముగా, మృదువుగా, నెమ్మదిగా, దీనముగా, లోబడు ట్లుగా సిద్ధముగా మారువరకు ఆ సాగగోట్టు వానివైపు చూచువరకు శోధన వెంబడి శోధనను, పరీక్ష వెంబడి పరీక్షను ఆయన నీకిచ్చును. అనేక సార్లు నీకు సంబవించు అగ్ని వంటి శ్రమలు, రోగములు, హింసలు నీకు వింతగా కనబడును. (రోమా 5:1-5, 1 పేతురు 4:12-13) వాటి ద్వారా కేవలము నిన్ను పరీక్షించుటకు, నీనుండి మురికిని వేరు చేయుటకు నీ నుండి మురికి లోహము తీసి వేయుటకు, నిన్ను మేల్కొల్పుటకు, ప్రజలు నీలో క్రీస్తు ప్రతిబింబమును చూడగల్గు వరకు అవి నీకు సంభవించును, అది నీలోని క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడు. (9)

పరిశుద్ధాత్మయొక్క స్థానములో, దానికి మారుగా ఏదో అనుభూతిని పొందుటకు ప్రయత్నించవద్దు. నూతన జన్మ వచ్చినపుడు నీవు మార్పు చెందియున్నావు. నీవు దానిని రుజువు చేయుటకు గానూ, ఏమి చేయవలసిన పనిలేదు. నీ జీవితము దానిని ఋజువు చేస్తుంది. నీవు నడుస్తుండగా నీ ప్రేమ, సమాధానము, ధీర్ఘశాంతము, మృదుత్వము, సాత్వికము, సహనము, నీవు అదేయైయున్నావు. మరియు సర్వ

ప్రపంచము నీలో క్రీస్తు ప్రతిబింబమును చూస్తుంది.

ఇప్పుడు భాషలతో మాట్లాడుట, కేకలు వేయుట, అవన్నియు ఆ విధమైన జీవితమును వెంబడించు గుణలక్షణములు మాత్రమే. నీవు ఆ జీవమును ఎన్నడూ కలిగియుండకుండా, ఆ గుణ లక్షణములను నీవు అనుకరించవచ్చు కూడా. దానిని మనం చూద్దాం. అది నిజమని ఎంతమందికి తెలియును! నిశ్చయముగా నీవు తప్పక దానిని చేస్తావు. ఎందుకనగా నీ చుట్టూ దానిని నీవు చూడగలవు. ఆనిజమైన జీవితమును నీవు జీవించనంత వరకు, నీవు పరిశుద్ధాత్మను పొందినావని అనుటకు అది ఋజువు అని నీవు ఏమీ చెప్పలేవు. నీవు భాషలతో మాట్లాడగోరినట్లయితే, ఆ జీవము నాకున్నదని రుజువు చేయు జీవితమును నీవు జీవించినట్లయితే మంచిదే. అది మంచిది. నీవు కేకలు వేయగోరినట్లయితే, అది మంచిదే. కొన్ని సార్లు నేనునూ ఆనందముతో అలా కేకలు వేస్తాను. కనీసము చెప్పులు కూడా వేసుకొనను. వాటిని విడిచిపెట్టి గంతులు వేయాలను కొంటాను. అది అద్భుతము, నేను దానిని నమ్ముతాను.

నేను దర్శనములను చూశాను. రోగులు బాగవుట, చనిపోయిన వారు లేవబడుట చూశాను. రోగులు పరుండబెట్టబడియున్నప్పుడు డాక్టర్లు వారియొద్దకు వచ్చి, వారి పని అయిపోయినదని నడిచివెళ్ళిపోయారు. మరి కొన్ని గంటలకు పరిశుద్ధాత్ముడు తిన్నగా వారి మధ్యకు వచ్చి, నాకు ఒక దర్శనమును చూపి, నీవు అక్కడకు వెళ్ళి ఆవ్యక్తిని లేపుము, అనుట నేను చూశాను. అదికాదు అవి గుణ లక్షణములు (10)

ఓ, దేవుడు ఎంతగా సంఘమును ఆశీర్వదించవలెనని కోరుచున్నాను. కోడి తన పిల్లలను రెక్కల క్రిందకు ఏలాగు చేర్చుకొనునో అలాగే నేనునూ నీ పిల్లలను ఎన్నోమారులు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరు ఒల్లక పోతిరి. మీరు పరిశుద్ధాత్మ నాయకుని మాట వినుటకు బదులుగా మానవ నాయకుల మాటలను వినుచున్నారు. పరిశుద్ధాత్మ భోదకుని మాటలు వినుటకు బదులుగా మానవ ఉపదేశకుల మాటలను మీరు విన్నారు. లోకమునకు ఉప్పుగా ఉండునట్లుగా, నీవు చక్కగా ప్రవర్తించునట్లుగా, నీవు ఒక మంచి స్త్రీవలె ప్రవర్తించునట్లుగా, నీ ప్రవర్తనను భోదించు వాడు పరిశుద్ధాత్మయే. (మత్తయి 5:13)

ఉప్పు దాహమును పెంచుతుంది. నీవు మంచి క్రైస్తవ జీవితమును జీవించినట్లయితే, అప్పుడు మనుష్యులు నీవలె జీవించాలని దాహము చెందుతారు. దానిని నీకై నీవు చేయలేవు. దానిని చేయుటకు క్రీస్తు నీలో ఉండవలసియున్నది. లోకము యదార్థమైన దానిని చూడాలనుకొనుచున్నది. ఆ కారణము చేతనే క్రైస్తవులము అని చెప్పుకొనువారు బయటకు వెళ్ళి లోకములోని వారివలె ప్రవర్తించుట చూస్తున్నారు. (11)

ఇప్పుడు ఒక చిన్న చెట్టువలె నీ మాదిరిగా అది ఉన్నది. ఒక చిన్న బిడ్డ రూపములో నీవు క్రీస్తుని అంగీకరించిన తరువాత ( 1 యోహాను 2:13-25) అపుడు మనము

క్రీస్తుతో కలిసి నాటబడియున్నాము. (1 కొరింథీ 1:30–31) ఇపుడు చిన్న చెట్టు చేసే ఒక పని ఏమిటంటే నీవు దానికి నీరు పోస్తూ ఉండగా, ఆ నీటిని అది త్రాగుట ప్రారంభిస్తుంది. ఆ చెట్టు దానికి కావలసినంత నీరు త్రాగిన తరువాత, మరి ఇంకా ఎక్కువ నీరు ముందుకు త్రాగవలసియుంటుంది. అది కావలసినంత నీరు త్రాగిన తరువాత అది కొమ్మలు వేస్తుంది. ఇంకా నీరు త్రాగుకుంటూ అది ఆకులను వేస్తుంది. ఇంకా నీరు త్రాగకుంటూ అది మొగ్గలు వేస్తుంది. ఇంకా నీరు త్రాగుకుంటూ బత్తాయి పండ్లు కాస్తుంది. ఆ చెట్టు అన్ని వేళలా త్రాగుతూ, త్రాగుతూ, త్రాగుతూ ఉంటుంది.

మనము తిరిగి జన్మించిన దేవుని సేవకులమైనపుడు. దేవుని వాక్యబీజము మన హృదయములో నాటబడుతుంది. అపుడు మనము త్రాగుతూ, త్రాగుతూ, త్రాగుతూ ముందుకు ఎదుగుతాము. నీవు పరిశుద్ధాత్మ బాప్తీస్మమును పొందినపుడు, ఈ జీవన యాత్రలో నీకు కావలసిన దంతయూ నీలోనే ఉన్నది. నీలో క్రీస్తును కలిగియున్నపుడు, నీకు కావలసిన స్వస్థత, నీకు కావలసిన సంతోషము, ఎన్నడైనా నీకు కావలసినంత శక్తి, మరియు నీకు కావలసిన వన్నియూ నీలోనే ఉన్నవి. (యోహాను 10:10) కాని నీవు చేయవలసిన దేమంటే నీవు త్రాగుతూ, త్రాగుతూ, త్రాగుతూ వుండాలి, ఆ చెట్టువలె.

ప్రజలు తగినంతగా దాహముగొనరు. బైబిలు చెప్పుచున్నది. నీతి కొరకు ఆకలి దప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడుదురు. (మత్తయి 5:6) నీవు దాహముతో ఉన్న నీవు ఎంత ఎక్కువగా త్రాగుతావో అంత ఎక్కువగా వ్యాప్తి చెందుతావు. నీవు ఎక్కువ కృప పొందిన కొలది నీవు ఎక్కువ శక్తిని కలిగియుంటావు. క్రీస్తు నుండి త్రాగుతూ ఉండగా, నీవు ఎక్కువ విశ్వాసమును కలిగియుంటావు. క్రీస్తు నుండి త్రాగుతూ వుండగా నీవు ఎక్కువ విశ్వాసమును కలిగియుంటావు. ఒక విత్తనము త్రాగురీతిగా, క్రీస్తు అనుగ్రహించిన నిత్య జీవపు ఊట నుండి నీవు త్రాగుచున్నారు, (11) నీ హృదయంలోని క్రీస్తు నిన్ను ఒక వింతైన వ్యక్తిగా, ఒక క్రొత్త సృష్టిగా మార్చును. (2 కొరింథీ 5:15–17). (13)

పరిశుద్ధాత్మ అనగా ఏమిటి? అది నీలో ఉన్న క్రీస్తు ఆత్మ (రోమా 8:9) ఆదరణ కర్త అదే పరిశుద్ధాత్మ (యోహాను 14:19–26) యేసు అన్నాడు. కొంతకాలము లోకము మరి ఎన్నడునూ నన్ను చూడదు. అయిననూ మీరు నన్ను చూస్తారు. ఏలయనగా నేను మీతోనూ, మీలోనూ యుగ సమప్తి వరకు ఉంటాను. (14)

ఆయన తండ్రి యొద్దకు వెళ్ళినట్లైతే పరిశుద్ధాత్ముడు వస్తాడు. (లూకా 24:48–49) అది నిజమేనా? మరోక లేఖనము చెపుతుంది. నేను వెళ్ళని యెడల ఆదరణ కర్త మీ యొద్దకు రాడు, నేను వెళ్ళిన యెడల నేను తిరిగి వచ్చి మీతోనూ, మీలోనూ ఉ ంటాను. (యోహాను 16:7–11) అది నీతోవున్న దేవుడు, మొదటగా మీకు పైగాఉన్న దేవుడు, ఇప్పుడు నీలో ఉన్న పరిశుద్ధాత్మ నీలో ఉన్న దేవుడు. అందుకే పరిశుద్ధాత్మ

ఇయ్యబడినది. అది పరిశుద్ధ జీవితము కొరకు ఇయ్యబడినది. అది నిన్ను వ్యర్థమైన మాటల నుండి వేరుచేస్తుంది. పేకాట ఆడకుండా చేస్తుంది. జూదములు చేయకుండా చేస్తుంది. ఆ మూలన నీవు చేయు ఈ కార్యము అన్నింటిని మానిపిస్తుంది. నీ భార్యకు అపనమ్మకముగా జీవిస్తూ, నీవు వ్యర్థముగా కాలము గడుపుటను అది మానిపిస్తుంది. అది దానినే మానిపిస్తుంది. అది నిజము. మరొకరి భార్యను నీవు వివాహము చేసికొనకుండా అది నిన్ను ఆపుతుంది. అది ఖచ్చితముగా నిజము. అది అదేయైయున్నది. అది నిన్ను పరిశుద్ధమైన జీవితము జీవించునట్లు చేస్తుంది. నిన్ను పొగత్రాగకుండా, సారాయి త్రాగకుండా, ఏదో ఒక గొప్ప వ్యక్తివి నీవు కాకుండా అది నిన్ను ఆపుతుంది. నీలో నుండి వాటిని తీసివేస్తుంది. అదే పరిశుద్ధాత్మ యొక్క శక్తి, పైనున్న వాటిని ఇష్టపడేలా చేస్తుంది. (కొలస్సీ 3:1-4) అది నీలోని క్రీస్తు మనస్సు (ఫిలిప్పీ 2:5-7). ఆ కార్యములను నీవు చూడకుండా చేస్తుంది. నీవు వాటి వైపు చూసినపుడు నీ తలను తిప్పుకుంటావు.

అది నిజము. అది నిన్ను అలా చేస్తుంది.

నీవంటావు అది నేను చేయలేను, ఓ దానిని నేను చేయలేను, నిశ్చయముగా నీవు, దానిని చేయలేవు. ఆ పని కొరకే పరిశుద్ధాత్మ వచ్చియున్నాడు. అది ఆ పనే చేసింది. నీ పాత అలవాట్లను, నీ పాత కార్యములను నీలో నుండి తీసివేయుటకే అది వచ్చినది. ఆ పాత చాడీలు చెప్పే మనస్సు, దేవునికి స్తోత్రం, నేనొక మెథడిస్టును వారు పరిశుద్ధులమని చెప్పుకుంటూ నేలపై పడి దొర్లువారు వారితో నాకు నిమిత్తము లేదు అని నిన్ను నీవు వారినుండి వేరు పర్చుకోవటం. వాటినన్నింటినీ నీలో నుండి తీసివేయుటకే పరిశుద్ధాత్ముడు వచ్చియున్నాడు.

మరియు నీలో క్రీస్తు ఆత్మవున్నట్లయితే నీవు పైనుండి వచ్చినవాడవు. (యోహాను 17:6-14) అపుడు నీవు ఇక్కడవున్న ఒక క్రొత్త వ్యక్తివి. నీవు ఏ స్థలము నుండి వచ్చావో ఆ స్థలము యొక్క స్వభావమును నీవు కలిగియున్నావు. నేను దానినే మీకు చెప్పుటకు ప్రయత్నించుచున్నాను. (15)

ఈ దినమున నేను ఆశ్చర్యపోవుచున్నాను. నీవు క్రైస్తవుడవా? అని నేను అనేకసార్లు ప్రజలను అడిగినపుడు, వాళ్ళంటారు, నేను ఒక మెథడిస్టుని, నీవు ఒక క్రైస్తవుడవా? ఓ, నేను ఒక బాప్టిస్టును, ఒక ప్రెస్బిటేరియన్న, ఒక పెంతికొస్తును, ఒక ఫిలిగ్రిమ్ హెూలినెసు, లేదా ఎదో సంఘపువాడను అంటారు.

వారు అది కావచ్చు, ఇప్పుడు ప్రశ్న అదికాదు, ప్రశ్న ఏమిటంటే నీవు క్రైస్తవుడవేనా? నీవు క్రీస్తును అంగీకరించనంత వరకు క్రైస్తవుడవు కావు. నీలోని క్రీస్తు (రోమా 8:9) (16)

అందుచేతనే తప్పనిసరిగా ఈ దినమున పరిశుద్ధాత్మ ఉండవలసియున్నది.

కారణము నీ జీవితము, నీలో జీవించునది అయనే, నీవు నీ జీవితమును జీవించలేవు. నీలో జీవించునది ఆయనే. నీవు నీ జీవితమును జీవించలేవు. నీవు పరిశుద్ధాత్మను పొందిన తరువాత, అపుడది నీలోని క్రీస్తె ఉన్నాడు. (కొలస్సి 1:18-20) ఆయన నీ జీవితంలో ప్రధానుడు కాని ఎడల గుర్తించుకో, నీవింకా పరిశుద్ధాత్మను పొందలేదు కారణము, ఆయన నీలో ఉన్నట్లయితే, ఆయన తన స్వంత జీవితమును జీవించును. నీవు ఎంత మాత్రము నీవాడవు కావు మీరు చనిపోయారు, మీ జీవము క్రీస్తుతో కూడా దాచబడియున్నది. మరియు పరిశుద్ధాత్మ చేత ముద్రించబడియున్నది. (కొలస్సీ 3:1-4) అందుచేత యిక ఎంత మాత్రము ఇది వరకు ఉండినట్లుగా నీకై నీవు ఉ ండలేవు (17).

చూడు, నీలోని క్రీస్తు, నీ జీవితమునకు కేంద్రమైన ప్రత్యక్షతగా తన్ను చేసికుంటాడు. నీలోని క్రీస్తు జీవము ప్రత్యక్షతకు కేంద్రముగా ఆయనను చేస్తుంది. బైబిలులోని క్రీస్తు, బైబిలును క్రీస్తు యొక్క పూర్తి ప్రత్యక్షతగా చేయును. చూశారా! దేవుడు ఏమి చేయాలని ప్రయత్నించుచున్నాడో?

మరప్పుడు క్రొత్త జన్మ అనగా ఏమిటని నీవంటావు, మంచిది, బ్రైన్‌హాం సోదరుడా, క్రొత్త జన్మ అనగా ఏమిటి? క్రొత్త జన్మ అనగా యేసు క్రీస్తు వ్యక్తిగతముగా తన్ను నీకు ప్రత్యక్షపరచుకొనుటయే. ఆమెన్. చూశారా! నీవు సంఘములో చేరుట కాదు. ఏదో కరచాలనం చేయుట కాదు, నీవు ఏదో భిన్నమైనదిగా చేశావు. నీవు ఏదో సిద్ధాంతమును చదివావు, ఏదో ఒక అజ్ఞల పట్టి ప్రకారం జీవిస్తానని వాగ్దానం చేశావు. కాని క్రీస్తు, బైబిలు.... ఆయన నీకు బయలు పరచబడిన వాక్యమైయున్నాడు. ఎవరు ఏమి అన్నప్పటికీ ఏమి జరిగినప్పటికీ, అది క్రీస్తే, పాష్టరు., యాజకులు, అది ఏమైనప్పటికీ.... అది నీలోని క్రీస్తెయున్నాడు. ఆ ప్రత్యక్షత మీదనే సంఘము నిర్మించబడియున్నది. (మత్తయి 16:13-20)

ఇప్పుడు గమనించండి. దేవుడు తన్ను తాను తెలియపర్చుకొనుచున్నాడు. మనము గవర్నమెంటు ద్వారా క్రైస్తవ్యమునకు శిష్యులను మార్చవలసిన పనిలేదు. కాని నీలోని క్రీస్తు ప్రత్యక్షత ద్వారా, దేవుడు క్రీస్తులో యుండినట్లుగా వారిని మార్చవలసియున్నది. దేవుడు క్రీస్తులో ఉన్నట్లుగా, క్రీస్తు నీలో ఉన్నాడు. దేవుడు క్రీస్తులో ఏమిచేశాడో, క్రీస్తు నీలో అదే చేస్తాడు. దేవుడు క్రీస్తులో సూచక క్రియలను చేశాడో, అవే క్రీస్తు నీలో చేస్తాడు. ( ఓ, అది అద్భుతముగా లేదా! ఓ, అది నాకు యిష్టము.

యేసు అన్నాడు. ఆ దినమున (అనగా ఈ దినమున) ఆ దినమున ఈ ప్రత్యక్షత తెలియపర్చబడిన దినమున) నేను తండ్రి యందును, తండ్రి నాయందును, నేను మీ యందును, మీరు నా యందును యున్నామని తెలుసుకొంటారు. (ప్రత్యక్షత బయలు పరచబడినపుడు) ఆ దినమున నేను, నా తండ్రి ఒక్కటని మీరు తెలుసుకుంటారు.

నేను తండ్రి యందునూ, తండ్రి నా యందునూ. ఇప్పుడు ప్రత్యక్షత వచ్చినపుడు, అది నేను మీయందునూ, మీరు నా యందును వున్నారు. (యోహాను 14:20)

ఏమిటది? ప్రజలు కాదు, శిరస్సు మరియు శరీరము ఒక్కటిగా మారింది. అది తన ప్రజలలో బయలు పరచబడిన దేవుడు,, ఆ కారణముచేతనే భార్యభర్తలిద్దరూ ఎంత మాత్రము ఇద్దరు కాదు. వారు ఒక్కటై యున్నారు. దేవుడు, ఆయన సంఘము ఒక్కటి. నీలోని క్రీస్తు, దేవుని యొక్క గొప్ప ప్రత్యక్షత, (దేవునికి మహిమ). ఆయన పేరును కూడా కలిగియున్నాము. ఆయన పేరు యేసు అభిషక్తుడు ఆయన ఎందుకు యేసు అని పిలవబడ్డాడంటే, ఆయన అభిషేకించిబడిన వాడు, అది క్రీస్తు యొక్క అభిషేకించబడిన శరీరము ఆ శరీరము చేసినట్లుగా దేవుని రుజువు చేయుచూ, ప్రత్యక్షపరచుచున్నది. మరియు “ఆ శరీరము ఈ శరీరములను విమోచించియున్నది. (18)

ఇప్పుడు నీవు ఎంత గొప్ప వాడివో తెలుసుకొనగోరితే, నీ చేతిని ఒక కొలనులో పెట్టు లేదా ఒక బక్కెట్ నీటిలో పెట్టి నీ వ్రేలిని బయటకు లాగి నీవు నీ వ్రేలిని ఎక్కడ “పెట్టావో కనుగొనుము. నీవు ఏమి కాదు. నీవు లేకుండా, నేను లేకుండా ఆయన చేయగలడు, కాని ఆయన లేకుండా మనము ఏమి చేయలేదు. మనము ఆయనను కలిగియుండవలసి యున్నది. ఏలయనగా ఆయనే జీవమైయున్నాడు. ఆయన మాత్రమే. ఆయన గ్రంథము నెరుగుట కాదు. దీనిని ఎరుగుట కాదు, లేక దానిని ఎరుగుట కాదు. లేక ఏదో ఆచారమును ఎరుగుట కాదు. కాని ఆయనను ఎరుగుటయే నిత్యజీవము.

ఒక వ్యక్తిగా ఆయనను ఎరుగుట, అది నీలో ఉన్న క్రీస్తు. వాక్యము నీలో శరీరధారి ఆయెను. (యోహాను 17:3) అదే ఆయనను ఎరుగుట, నీవు మరియు ఆయన ఒక్కటైనప్పుడు, నేను చెప్పినట్లుగా ఆయన నీలోకి రావలసియున్నది. నీవు, దేవుడు మరియు మానవుడు ఒక్కటవుట నీవు ఎంత చిన్న వాడవో అని ఎరిగియుండుట.

అది నీలోని క్రీస్తు, దేవుడు మానవ హృదయంలో నివసించుచున్నాడు. (20) ఒక క్రైస్తవుడా? అది నీలోని క్రీస్తు నీలో క్రీస్తు ఉన్నట్లయితే అప్పుడు నీలో వాక్యమున్నది. (21)

వాక్యమునకు సంపూర్ణ విదేయత దేవున్ని తెస్తుంది. నీలో ఉన్న నిత్యమైన వాక్యము. అదే గురుతైయున్నది. నీలో వాక్యమున్నప్పుడు, అది నీలో ఉన్న క్రీస్తు. (22)

దేవుని ఆత్మ నీలో ఉన్నట్లయితే, అది క్రీస్తు వలె నిన్ను జీవింపచేస్తుంది. క్రీస్తువంటి జీవితము, అప్పుడు నీవు అందరిచేత చదవబడే పత్రికవుతావు. నీలోని క్రీస్తు నీలోనుండి తన వెలుగును ప్రతిబింబింపచేయుచున్నాడు. (2 కొరింథి 3:1–3) దేవుడు క్రీస్తులో నుండి లోకమును తనతో సమాధాన పరచుకొన్నట్లుగా, తన స్వంత శరీరము నుండి దేవుని ప్రతిబింబింపచేయుచున్నాడు. (2కొరింథి 5:18–19), (23)

చాలామంది బైబిలు చదవరు. కాని, దేవుడు నిన్ను సజీవమైన ప్రతినిధిగా చేశాడు. నీవు నడుచుచున్న పత్రిక, నడుచుచున్న బైబిలువై ఉండాలి. నీలోని క్రీస్తు, నీవు నడుచుచున్న దేవుని వాక్యమై ఉండాలి. నీ పలుకుబడి ద్వారా నీవు క్రీస్తు నుండి తొలగిపోయిన అనేక ఆత్మల విషయమై, తీర్పు దినమున నీవు దేవునికి లెక్క చెప్పవలసియున్నది. (24)

కాని ఓ, సోదరుడా! ఆ గురుతు ఓసారి నీ హృదయములో ఉంచబడినపుడు అది యేసుక్రీస్తు యొక్క పునరుద్ధానమైయున్నది. ఏదో జరుగుచున్నది. ఏది నిన్ను ప్రక్కకు త్రిప్పలేదు. నీవు ఎక్కడకు చెందినవాడవో నీకు తెలుసు. దేవుని వాక్యమునకు సంపూర్ణ విధేయత చూపుట నిన్ను గురుతుకు అర్హునిగా చేస్తుంది. ఇంకా దేనివలన కాదు. ఆయన ఆజ్ఞలన్నింటి ప్రకారము చేయువాడు ధన్యుడు. అట్టివాడు జీవ వృక్షమునకు హక్కుగల వాడగును. (ప్రకటన 22:14-15)

ఇప్పుడు నీ గురుతును తీసికొనుము. అది నీలో ఉన్న యేసుక్రీస్తు అని నీకు తెలియును. ఆ గురుతును అన్వయించుము. క్రీస్తు యొక్క జీవము నీలో ఉన్నదా? (25)

ఆయనలో నుండి బయలు వెళ్ళిన పరిశుద్ధాత్మ అని పిలవబడే మరో వ్యక్తి కాదు. అది మీకు అర్థమైందా? ఆయన తన ప్రజలలోనికి స్వయముగా తన్నుతాను కుమ్మరించుకొనుట, ఒక విశ్వాసిలోనికి కుమ్మరించుకొనుట, కుమ్మరించుకొనుట, దీనిని ఆలోచించుట ఎంత అద్భుతముగా ఎంత చక్కగా ఉన్నది. అరీతిగా చేయుట ఆయన నాటకములోని ఒక భాగమైయున్నది. దేవుని సర్వపరిపూర్ణత, దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత, శరీరముగా క్రీస్తునందు నివశించుచున్నది. (కొలస్సీ 2:9-10) ఆయన దేవుడై యున్నాడు. దేవుడే స్వయముగా, మూడవ వ్యక్తి కాదు, రెండవ వ్యక్తి కాదు, లేదా మొదటి వ్యక్తి కాదు, కాని వ్యక్తి. మానవ శరీరంలో దేవుడు ముసుగు వేయబడియున్నాడు. (26)

కాబట్టి నీలోనికి క్రీస్తును పొందుము. క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ఒక్కటే, పరిశు దాత్మ, క్రీస్తు అనగా అభిషేకించబడినవాడు, మరియు పరిశుద్ధాత్మ ఆ అభిషేకము మరియు అభిషేకించబడినది నీవే, చూశారా? అది నీలోని క్రీస్తు నిన్ను అభిషేకించుచున్నాడు. నాభావము చూశారా?

అప్పుడు నీవు సరి అయిన దానిని కలిగియున్నావు. అప్పుడు నిన్ను ఆయన కోరిన ఏ పనికైనా వాడుకొనగలడు, కారణము నీవు శరీరంలో వున్నావు. ఆ వరములలో దేనినైనా పొందుటకు పాత్రుడవు, కాని చూడు, శరీరమునకుబయట ఆ వరములలో ఒక దానిని కలిగియుండుట, అది నీకు ఏ ప్రయోజనము చేయదు.

మనుష్యుల భాషలతోనూ, దేవ దూతల భాషల తోనూ నేను మాట్లాడిననూ ప్రేమలేని వాడనైతే మ్రోగెడి కంచును, గణగణ లాడు తాళమునై యుందును. ప్రవచించు

కృపావరము కలిగి, మర్మమంతయూ, జ్ఞానమంతయూ ఎరిగిన వాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసము గల వాడనైననూ ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను. బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయూ ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరము ఇచ్చినను ప్రేమలేని వాడనైతే నాకు ప్రయోజనము ఏమియూలేదు. (1 కోరింథీ 13:1–3)

చూడు! ఆ కార్యములపై ఆధారపడవద్దు. పరిశుద్ధాత్మ ఒక వ్యక్తి. అది దేవుడే నీలోని దేవుడు, వ్యక్తి, దేవుడు నీ పూర్తి వ్యక్తిత్వమును వెలిగించును. నీవు మార్పు చెందియున్నావు. నీవు నూతన సృష్టివి (గలతీ 6.15) ఏ చిన్న విషయమైన తప్పు అయినపుడు అది తప్పు అని ఆయన నీకు చెప్పును. అప్పుడు నిమ్మళించుము. దాని చేయకుము, తండ్రీ! ఆ రీతిగా చేయుట నా భావము కాదు, నన్ను క్షమించుము. చూశారా! అదే పరిశుద్ధాత్మ(27)

మనము పరలోకమునకు వచ్చి ఈ రీతిగా ఎలా చెప్పగలము. నేను దీనిని నమ్ముతాను. కాని దానిని నేను నమ్మను. నీవు పూర్తి వాక్యమైయుండవలసియున్నది. ఏలయనగా నీవు ఆయనలో భాగమై యున్నావు.

ఆ రీతిగా తన సంఘమును చేయుటకు ఈ దినమున దేవుడు ప్రయత్నించుచున్నాడు.

ఒక సిద్ధాంతము ద్వారా కాదు, జనులారా! దానిలోనికి వారు మనలను ఒత్తిడి చేయుచున్నారు. అది వచ్చుట మీరు చూస్తున్నారు. గోడమీద చేవ్రాత, ఒక ప్రపంచ సంఘముగా మనము మారుటకు ఎంతో సమయము పట్టదు. మరియు ప్రతి సంఘము దానిలోనికి పడిపోవలసిందే. లేనిచో దాని పరిణామాలను నీవు ఎదుర్కోవాలి. మంచిది. నీవు దానిని ఎదుర్కొనుటకు సిద్ధముగా నున్నావా! అది ఏదో మంచిదని నీవు యోచించి, దానిని చేయుకుండుట మంచిది. "నీవు క్రీస్తును నీలో కలిగియుండుట మంచిది. కారణము, వాక్యము నిత్యమైయున్నది. ఆ వాక్యమే మరలా నిన్ను తిరిగి లేపుతుంది. నీవు ఆ వాక్యములో భాగమై యుందుము. నీవు వాక్యముతో గుర్తించబడతావు (28)

References:


1. యేసుక్రీస్తు యొక్క దేవత్వము (వాల్యూమ్ 20.నెం. 12) పేరా 82
2. ఐగుప్తులో ఇశ్రాయేలు. పేరా 63-66
3. మృగముయొక్క ముద్ర మీద ప్రశ్న–జవాబులు సి.ఒ.డి. పేజి 159
4. విమోచన ద్వారా సహవాసము (వాల్యూమ్ 26. నెం. 17) పేరా 244
5. ఆయన పునరుత్థానపు ఋజువు (వాల్యూమ్ 26. నెం. 16)
6. పెంతెకోస్తు విఫలమయినదని నేననుకొనినచోటు (55-1111, పేరా. 44)
7. ఎందుకు ప్రజలు ఇటు అటు ఊగుతున్నారు? (వాల్యూమ్ నెం. 14) పేజి. 18
8. యేసుక్రీస్తు ఒకేరీతిగా ఉన్నాడు. (56-0426) పేరా. 35
9. కాలపరీక్షకు నిలచిన దేవుని జ్ఞాపకములు. (57-0818) పేరా. 46
10. హెబ్రీ 5 మరియు 6వ అధ్యాయము, పేజి. 189.
11. ఆయన స్వరము వినుము (58-0328) పేరా. 43
12. తండ్రిని మాకు చూపుము (59-0419 E) పేరా. 34.

13. ప్రారంభంలో అది అలా ఉండలేదు (59–1125) పేరా. 30
14. పరిశుద్ధాత్మ ఏమైఉండెను ( వాల్యూమ్ 4. నెం. 2) పేరా 52,57
15. పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇయ్యబడెను. (వాల్యూమ్ 4.నెం.3) పేరా 65
16. మేము ఎవరియొద్దకు వెళ్ళుదుము. పేరా 16.
17. ప్రభావము (63–0803%జు%) పేరా. 22
18. క్రీస్తు దేవుడు బయలు పరచిన మర్మము. పేజి 36, 65, 85
19. ప్రభావము (63–11308) పేరా 113
20. దేవుని వరములు ఎల్లప్పుడు వాటి స్థానములను కనుగొంటాయి. (వాల్యూమ్ 6. నెం. 3) పేరా, 88
21. వెలుగువైపునకు త్రిప్పగల ఒక మనిషి అక్కడ ఉన్నాడు (వాల్యూమ్ 6.నెం. 1) పేరా, 209
22. గురుతు (64–0208) పేరా. 124
23. గురుతు (64–0308) పేరా 131, 139
24. ముసుగు తీసివేయబడిన దేవుడు (వాల్యూమ్ 9. నెం. 1) పేరా. 77
25. గురుతు (64–0308) పేరా. 131, 139
26. ముసుగు తీసివేయబడిన దేవుడు (64–1205) పేరా. 26
27. ప్రశ్నలు–జవాబులు (64–0830%వీ%) సి.ఒ.డి. పేజి. 1079
28. గుర్తించబడిన దేవుని మహోన్నత కళాఖండము (64–1205) పేరా. 69

Translator : Pastor Daniel Kattupalli, Kuntamukkala, Krishna Dt, A.P. India

Spiritual Bulding Stone No. 144
from the Revealed Word of this Hour, compiled by :
Pastor Gerd Rodewald, Friendenstr.
69, D-75328 Schomberg, Germany.